నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

శనివారం 4 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 4, 2023
SANGAREDDY
పేజీలు : 12
PAGES

# కాంగ్రెస్‌కు ఓట్లేసి కష్టాలు తెచ్చుకోవద్దు

**బీఆర్ఎస్ కార్యకర్తలు కదన సింహాల్లా కదిలిరావాలి**

**చింతా ప్రభాకర్ కృషితోనే సంగారెడ్డికి మెడికల్ కళాశాల**

- ఎమ్మెల్యే జగ్గారెడ్డి మొసలి కన్నీళ్లకు ప్రజలు మోసపోవద్దు
- ఎమ్మెల్యే గల్లీకో ఏటీఎం ఎక్కడ కనిపిస్తున్నాయ్..
- మాయమాటలతో ఓట్లు దండుకునే నైజం కాంగ్రెస్‌ది
- తెలంగాణ ద్రోహి జగ్గారెడ్డికి గుణపాఠం చెప్పాలి
- నియోజకవర్గంలో 10వేల మందికి ఇండ్ల స్థలాలు ఇప్పిస్తా..
- రూ.400లకే ఇంటింటికీ గ్యాస్ సిలిండర్
- కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలి
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- పోతిరెడ్డిపల్లిలో సంగారెడ్డి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమావేశం
- పలువురు బీజేపీ, కాంగ్రెస్, బీసీసంఘం నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ చేరిక



సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో బీఆర్ఎస్ సంగారెడ్డి అభ్యర్థి చింతా ప్రభాకర్

**కాంగ్రెస్‌కు ఓట్లేసి కష్టాలు తెచ్చుకోవద్దని** ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కదన సింహాల్లా కదనరంగంలోకి దూకితే కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గాల్లో కొట్టుకుపోతారన్నారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి పీఎస్ఆర్ గార్డెన్‌లో నియోజకవర్గంలోని బూత్ కమిటీలు, వంద ఓటర్ల ఇన్‌చార్జిలు, గ్రామ అధ్యక్షులు, పార్టీ నాయకులతో మంత్రి హరీశ్‌రావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మాయమాటలతో కాంగ్రెస్ పార్టీ మరొక్కసారి ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకునేందుకు వస్తున్నదన్నారు. తెలంగాణ ద్రోహులకు గుణపాఠం చెప్పే సమయం వచ్చిందని, ఎమ్మెల్యే జగ్గారెడ్డి మొసలి కన్నీళ్లకు ప్రజలు మోసపోవద్దని సూచించారు. జగ్గారెడ్డి గెలిచిన తర్వాత సంగారెడ్డి ప్రజల కష్టాలు పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కరోనా కష్టకాలంలో ప్రజల మధ్యనే ఉంటూ సేవచేసిన చింతా ప్రభాకర్‌ను ఆదరించి, ఆశీర్వదించాలని కార్యకర్తలకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

– సంగారెడ్డి, నవంబరు 3

8



జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు, పార్టీ నేతలు

# కాళేశ్వర జలాలతో జహీరాబాద్‌ను తడుపుతాం

2

- ఈ ప్రాంతంలో ప్రతి ఎకరాకూ గోదావరి నీరిస్తాం..
- రెండేండ్లలో ఎత్తిపోతల పనులు పూర్తిచేస్తాం
- 10 వేల మందికి ఇంటి స్థలాలతో పాటు నిర్మాణానికి డబ్బులు మంజూరు చేస్తాం
- బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు పక్కా లోకల్ వ్యక్తి
- కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ అభ్యర్థులు స్థానికేతరులు
- స్థానిక దళితులకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వని పార్టీ కాంగ్రెస్
- బీఆర్ఎస్ స్థానిక వ్యక్తికి టికెట్ ఇచ్చింది.. ఓట్లువేసి ఆశీర్వదించాలి
- జహీరాబాద్‌కు పక్కనే ఉన్న కర్ణాటకలో కరెంట్ కష్టాలు
- తెలంగాణ ద్రోహులకు తగిన బుద్ధి చెప్పాలి
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- జహీరాబాద్‌లో నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీ కార్యకర్తలతో సమావేశం

**జహీరాబాద్‌లో ప్రతి ఎకరాకూ కాళేశ్వర జలాలు** ఇవ్వడంతో పాటు రెండేండ్లలో ఎత్తిపోతల పనులు పూర్తి చేస్తామని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు హామీ ఇచ్చారు. శుక్రవారం జహీరాబాద్‌లోని పస్తాపూర్ చౌరస్తాలోని ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బూత్ కమిటీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి స్థానిక వ్యక్తి, బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావుకు భారీ మెజార్టీ తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇక్కడి దళితులకు కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీలు ప్రాధాన్యత ఇవ్వకుండా స్థానికేతరులకు అవకాశం ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. జహీరాబాద్‌కు పక్కనే ఉన్న కర్ణాటకలో వ్యవసాయానికి ఎన్ని గంటలు కరెంట్ సరఫరా చేస్తున్నారో తెలుసుకోవాలన్నారు. ఇటీవల తాండూర్‌లో జరిగిన బహిరంగ సభలో కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ 5 గంటలు ఇస్తున్నామని అబద్ధంతో ప్రజలను మభ్యపెట్టారని, కానీ.. అక్కడ 3 గంటలు ఇవ్వడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ద్రోహులు పవన్‌కల్యాణ్, షర్మిల, చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని, జహీరాబాద్ ప్రజలు మేల్కొని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను ఆదరించి మాణిక్‌రావును గెలిపించాలని కార్యకర్తలు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

– జహీరాబాద్, నవంబర్ 3



జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

# మీ బిడ్డగా వస్తున్న.. ఆశీర్వదించండి

- ‘ఖేడ్’ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం
- నారాయణఖేడ్ బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి
- సిర్గాపూర్ మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం

**నారాయణఖేడ్‌ను మరింత అభివృద్ధి చేసుకుందాం**



సిర్గాపూర్: పోచాపూర్ ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి

# సీఎం కేసీఆర్ అంటేనే నమ్మకం

- ఆయన పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్
- అందోల్ జోరుగా ఎన్నికల ప్రచారం
- నీరాజనం పలికిన ప్రజలు

8



అందోల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్